ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 కనిష్ఠం 22.7



ఆదిలాబాద్

జిల్లా వార్తలు

3

బుధవారం 2 జూలై 2025

జిల్లాలో మండలాల వారీగా ఇప్పటి వరకు కురిసిన వర్షపాతం వివరాలిలా...

భీంపూర్	217.2 (మి.మీ.)	సాధారణ (వర్షపాతం)	తలమడుగు	249.3	సాధారణం
జైనథ్	292.9	అధికం	బజార్‌హత్నూర్	260.3	సాధారణం
బేల	237.1	అధికం	బోథ్	149.8	లోటు
గాదిగూడ	140.5	లోటు	నేరడిగొండ	96.8	లోటు
నార్నూర్	218.2	సాధారణం	ఇచ్చోడ	322.1	అధికం
ఇంద్రవెల్లి	262.1	సాధారణం	సిరికొండ	200.3	సాధారణం
గుడిహత్నూర్	304.2	అధికం	ఉట్నూర్	193.1	సాధారణం
ఆదిలాబాద్ రూరల్	250.9	సాధారణం	సోనాల	132.5	లోటు
ఆదిలాబాద్ అర్బన్	283.9	అధికం	సాత్నాల	219.7	సాధారణం
మావల	239.2	సాధారణం	బోరజ్	270.0	అధికం
తాంసి	271.4	అధికం			

● జిల్లాలో కురుస్తున్న వర్షం



ఇంకా.. సాధారణమే!

- జిల్లాలో 229.1 మి.మీ.ల వర్షపాతం నమోదు
- నాలుగు మండలాల్లో ఇంకా లోటు వర్షపాతమే..
- ప్రాజెక్టుల్లో కనీస స్థాయిలో కనిపిస్తున్న నీటి నిల్వలు
- వర్షాధార పంటల సాగుకు అనుకూలమైన వాతావరణం
- జూలై పైనే అన్నదాతల ఆశలు

ఆదిలాబాద్, జూలై 1(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచి పోయినా.. జిల్లాలో ఇంకా సాధారణ వర్షపాతమే కనిపిస్తుంది. ఈయేడు మే చివరి మాసంలో ముందస్తు వర్షాలు మురిపించినా.. ఆ తర్వాత ముఖం చాటేయడంతో పంటల సాగు పనులు కొంత ఆలస్యంగానే ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 80 శాతం పంటల సాగు పూర్తయినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. జూన్ మాసంలో కురిసిన అడపాదడప వర్షాలకు అన్నదాతలు పంటలను సాగు చేశారు. అయితే మెట్ట పంటల సాగుకు అనుకూలమైన వాతావరణం ఉండడంతో అన్నదాతల్లో కొంత హర్షం వ్యక్తమవుతుంది. జిల్లాలో వర్షాధారంగా పత్తి, సోయా, కంది, మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న పంటలను ఎక్కువగా సాగు చేస్తారు. కానీ ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో భూగర్భజలాలు పాతాలంలోనే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలోనే అత్యధిక వర్షపాతం నమోదయ్యే జిల్లాలో ఇంకా కొన్ని మండలాల్లో లోటు వర్షపాతమే కనిపిస్తుంది. జూన్ 1 నుంచి జూలై 1 వరకు జిల్లా వర్షపాతం 216.7 మి.మీ.ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 229.1 మి.మీ.ల వర్షపాతం కురిసింది. అత్యధికంగా ఇచ్చోడ మండలంలో 322.1 మి.మీ.ల వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా నేరడిగొండ మండలలో 96.8 మి.మీ.ల వర్షం కురిసింది. దీంతో జూలై మాసం పైననే అన్నదాతలు భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే రెండవ పంటకు అనుకూలంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



జిల్లా కేంద్రంలో జోరుగా కురుస్తున్న వర్షం

7 మండలాల్లోనే అధిక వర్షపాతం

జిల్లాలోని 21 మండలాలకు గాను ఇప్పటి వరకు 7 మండలాల్లోనే అధిక వర్షపాతం కురిసింది. మరో నాలుగు మండలాల్లో లోటు వర్షపాతం కనిపిస్తుంది. మిగితా 10 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. లోటు, సాధారణం, అధిక వర్షాపాతంతో జిల్లాలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. జైనథ్, బేల, గుడిహత్నూర్, ఆదిలాబాద్ అర్బన్, తాంసి, ఇచ్చోడ, బోరజ్ మండలాల్లో అత్యధిక వర్షపాతం కురవగా.. నార్నూర్, ఇంద్రవెల్లి, భీంపూర్, ఆదిలాబాద్ రూరల్, మావల, తలమడుగు, బజార్‌హత్నూర్, సిరికొండ, ఉట్నూర్, సాత్నాల మండలాల్లో సాధారణ వర్షపాతం, గాదిగూడ, బోథ్, నేరడిగొండ, సోనాల మండలాల్లో లోటు వర్షపాతం కనిపిస్తుంది. జిల్లా సాధారణ వర్షపాతంలో పెద్దగా తేడా లేకపోయినా.. పలు మండలాల్లో లోటు వర్షపాతం నమోదు కావడంపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూలై మాసంలోనూ ఇవే పరిస్థితులు ఉంటే చివరి సమయంలో పంటల సాగుకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందంటున్నారు.

అంతంత మాత్రంగానే నీటి నిల్వలు

వానాకాలం సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి భారీ వర్షాల జాడేలేక పోవడంతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లో అంతంత మాత్రంగానే నీటినిల్వలు కనిపిస్తున్నాయి. జిల్లాలో ప్రధానంగా చెప్పుకునే సాత్నాల, మత్తడివాగు, దేగామ, చిక్‌మన్ ప్రాజెక్టుల్లో కనీస స్థాయిలో కూడా నీటి నిల్వలు కనిపించడం లేదు. మత్తడివాగు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 277.50 మీటర్లు కాగా, ప్రస్తుతం 275.00 మీటర్లకు చేరుకుంది. ఎగువ ప్రాంతం నుంచి ఏమాత్రం ఇన్‌ఫ్లో కనిపించడం లేదు. అలాగే సాత్నాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 286.50 మీటర్లు కాగా, ప్రస్తుతం 281.65 మీటర్లకు చేరుకుంది. అలాగే చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు లేకపోవడంతో వెలవెలబోతున్నాయి. దీంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. అడపాదడప కురుస్తున్న వర్షాలకు ఆశించిన స్థాయిలో ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహం వచ్చి చేరడం లేదంటున్నారు.

మెట్ట పంటలకు మేలే..

వానాకాలం సీజన్‌లో ఎక్కువగా రైతులు వర్షాధార పంటలనే సాగు చేస్తారు. ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న వర్షాలు మెట్ట పంటలకు అనుకూలంగా ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పత్తి, సోయా, కంది, జొన్న, మొక్కజొన్న పంటలకు కురుస్తున్న వర్షాలతో మేలు కలుగుతుందని అన్నదాతలు అభిప్రాయపడుతున్నారు. వరి పంట సాగు కనీస స్థాయిలో ఉన్నా.. సరిపడ నీటి నిల్వలు లేకపోవడంతో ఆయకట్టు

(తరువాయి 4వ పేజీలో...)

బీజేపీ జాతీయ మండలి సభ్యుడిగా ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్, జూలై 1(ఆంధ్రజ్యోతి): బీజేపీ జాతీయ మండలి సభ్యుడిగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు పార్టీ అధిష్ఠా నం మంగళవారం ప్రకటించింది. దీంతో ఆయన నియా మకంపై పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీ య మండలి సభ్యునిగా ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే పాయల శంకర్ ఆనందం వ్యక్తం చేశాడు. పార్టీ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే జాతీ య మండలి సభ్యుడిగా నియామకం కావడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు.

4న పార్టీ శ్రేణులు తరలి రావాలి

● టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ

ఉట్నూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ నెల 4న జరిగే రాష్ట్ర కాంగ్రెస్ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి పార్టీ శ్రేణులు అధికంగా తరలి రావాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కోరారు. ఈ మేరకు ఉట్నూర్ క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. గ్రామ స్థాయి పార్టీ శ్రేణులతో మమేకం కావాలనే ఉద్దేశంతో పార్టీ సభను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, తదితర అధినేతలు హాజరు కానున్నట్లు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ పటిష్టత, నాయకత్వ బాధ్యతల నిర్వహణ, తదితర అంశాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టించి పని చేసే వారికి భరోసా కల్పిస్తారని తెలిపారు.

అభివృద్ధి పథంలో పల్లెలు

● మండల ప్రత్యేక అధికారి రవీందర్

నేరడిగొండ, జూలై 1(ఆంధ్రజ్యోతి): ప్రజా పాలనలో అభివృద్ధి పథంలో ప్రతీ పల్లె నడుస్తుందని మండల ప్రత్యేక అధికారి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణిలో 86 దరఖాస్తులకు గాను 51 మంది హాజరయ్యారని, 15 మంది సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి రవీందర్ అన్నారు. ఏ సమస్య ఉన్నా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో లక్ష్మణ్, మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి, సీనియర్ అసిస్టెంట్ రాజాబాయి, డిప్యూటీ తహసీల్దార్ మహేష్, నాగోరావు, ఏఈ ట్రాన్స్‌కో నాగేంద్రప్రసాద్, పౌర సరఫరాల అధికారి రామారావు, ఏపీవో వసంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఉట్నూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘ భవనంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షరిఫోద్దిన్, కట్ట లక్ష్మణచారిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉట్నూర్ పెన్షన్ భవనం నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరంలో పెన్షనర్లు నేత్ర పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఆపరేషన్లు అవసరం ఉన్న వారికి ఉచితంగా హైదరాబాద్ తీసుకుని వెళ్లి ఆపరేషన్లు నిర్వహిస్తారన్నారు. తిరిగి వారిని ఉచితంగానే ఉట్నూర్ నందు వదిలి పెడతారని ఆరోగ్యశ్రీ వారికి అతి తక్కువ ఖర్చుతో చికిత్స చేస్తారన్నారు.

ఇంటీరియర్ డిజైన్‌లో టాప్-1గా జిల్లా వాసి రాజేష్

ఆదిలాబాద్ అర్బన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో నిర్వహించిన హామ్‌స్టెక్ క్రియేటర్స్ కలెక్ట్‌లో భాగంగా ఇంటీరియర్ డిజైన్‌లో జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన సామల రాజేశ్ అగ్రస్థానం సాధించారు. మంగళవారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్

ఆదిలాబాద్ అర్బన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో 2025-26 మొదటి సంవత్సరం ప్రవేశం కోసం అర్హులైన ఎస్సీ విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జె అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన ఎస్సీ విద్యార్థినిలు అర్హులన్నారు. ఎంపీసీ, ఎంఎస్‌సీఎస్, ఎంజెడ్‌సీ, బీఏ, బీకాం (జనరల్), బీకాం కంప్యూటర్స్ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 4 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. టెన్త్, ఇంటర్ మెమో, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, టీసీ, ఫొటోలు, ఫ్రీ దోస్తు రిజిస్ట్రేషన్ ఐడీ, జిరాక్స్ సెట్స్‌తో హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెం. 8790009838 ద్వారా సంప్రదించాలని కోరారు.

పిచ్చిమొక్కల తొలగింపు

బోథ్, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్త కరత్వాడ గ్రామంలో రోడ్లపై పిచ్చి మొక్కలు గడ్డి పెరగడంతో పాటు మురికి కాలువలు అపరిశుభ్రంగా ఉన్న వార్త కథనాన్ని 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురితం కావడంతో పంచాయతీ అధికారులు స్పందించారు. దీనిలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేసి పిచ్చి మొక్కల తొలగించారు. దీంతో రోడ్డు పాదాచారులు నడిచేందుకు సుగమనం అయ్యింది. అంతకుముందు గ్రామస్థులు ఈ రోడ్డుపై నడవాలంటే భయం భయంగా ఉండేదని, ముఖ్యంగా విష పాములు సంచరిస్తూ ఉండేవని స్థానికులు పేర్కొన్నారు.



పిచ్చిమొక్కలతో పాటు గడ్డిని తొలగించడంతో మైదానంగా కనిపిస్తున్న రోడ్డు

రేపటి నుంచి ఆరోగ్య పాఠశాల

● డిసెంబరు 31 వరకు కార్యక్రమం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా ● జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో ఉపాధ్యాయులు, అధికారులకు శిక్షణ



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



పాల్గొన్న పలు శాఖల అధికారులు, మహిళలు

ఆదిలాబాద్ అర్బన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని ఈ నెల 3 నుంచి డిసెంబర్ 31 వరకు ఆరు నెలల పాటు ఆరు అంశాలు 24 వారాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. జిల్లా కేంద్రంలోనీ ఎస్టీయూ భవన్‌లో ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు సంబంధిత శాఖల అధికారులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలలో ఉదయం ప్రార్థన తర్వాత నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని, ఆర్‌బీఎస్‌కే టీమ్ మెడికల్ క్యాంప్ నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య జాతర కార్యక్రమం నిర్వహించేటప్పుడు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. అదే విధంగా మానస పుత్రిక ఆరోగ్య పాఠశాల కార్యక్రమం కలెక్టర్ నేతృత్వంలో విజయంతంగా నిర్వహించి విద్యార్థుల్లో పెను మార్పులు తీసుకు రావడంతో పాటు జిల్లాకు మంచిపేరు తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్ అజయ్, పెడోడ్కర్ సంతోష్, పసుల ప్రతాప్, రాములు, బేతం పోచారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రత్యూష, రఘురమణ, సైన్స్ అధికారి ఆరు అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ జితేందర్‌రెడ్డి, డీఆర్డీఓ, డీఎంహెచ్ఓ, డీఐఈఓ, డైట్ వైస్ ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, ఆయుష్ విభాగాధికారి పీతల్‌రాథోడ్, సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

ఆదిలాబాద్ అర్బన్: ఆయా శాఖల్లో పెండింగ్ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్యాంప్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించి వాటి పురోగతిపై ఆరా తీశారు. ఇందులో విద్యా వైద్యం, సివిల్ సప్లయి, ఇంజనీర్, ఈఈపీర్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయా శాఖలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాల పురోగతిపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. బడిబాటకు సంబంధించిన ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ 65,000 కాగా ఇప్పటి వరకు 58,000 చేరుకున్నామని, ఇంకా 4వేలు పెండింగ్‌లో ఉందన్నారు. అదేవిధంగా 4,206 జూనియర్ కాలేజీలకు ప్రభుత్వం టార్గెట్ ఇవ్వగా అందులో 2,582 మాత్రం పూర్తి చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ స్కూల్ వర్క్స్ డ్రింకింగ్ వాటర్ టాయిలెట్స్ కంపౌండ్ వాల్స్ ఇతర పెండింగ్ రిపేర్‌పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వైద్యశాఖకు సంబంధించి 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల పై చర్చించారు. ఇందులో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డీఎంహెచ్‌వో, డీఈవో, డీఎం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్

పోలీసులు ప్రజలతో మమేకం కావాలి

● జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, జూలై 1(ఆంధ్రజ్యోతి): పోలీసులు గ్రామాలను సందర్శిస్తూ సత్సంబంధాలను పెంపొందించుకుని మరింత మమేకం కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీసు హెడ్ క్వాటర్‌లో జిల్లా పోలీసులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయి సమాచర వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక దృష్టిని సారించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీసు ఆఫీసర్‌ను కేటాయించి గ్రామాలలో పోలీసు అధికారుల పేర్లు, సెల్ నెంబర్లను గోడలపై రాయించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహించాలన్నారు. ఇక నుంచి జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. నెల రోజుల పాటు 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని తెలిపారు. డయల్ 100ను ప్రజలు ఎక్కువగా ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్, న్యూసెన్స్‌లలో రాత్రి సమయాలలో రోడ్లపై పుట్టిన రోజు వేడుకలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దాబాల్లో మద్యం విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎలాంటి సమాచారమైన జిల్లా పోలీసు ముఖ్య అధికారికి చేరవేసేందుకు వాట్సాప్ నెం.8712659973 ద్వారా సమాచారాన్ని అందించాలని సూచించారు. అదనపు ఎస్పీ సురేందర్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్, డీఎస్పీలు పోతారాం శ్రీనివాస్, ఎల్.జీవన్‌రెడ్డి, సీహెచ్ నాగేందర్, అసిబుల్లా, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై దృష్టి సారించాలి

● మాజీ మంత్రి జోగు రామన్న

మావల, జూలై 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉజ్వల భవితను అందించే విద్యాలయాల్లో పూర్తి వసతులు కల్పించేలా ప్రభుత్వం దృష్టి సారించాలని, విద్యా రంగంపై నిర్లక్ష్యం వహించకుండా లోటు పాట్లను వెంటనే సరిచేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాల, కోలం ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను గుర్తించడంలో భాగంగా ఆయా పాఠశాలలను సందర్శించి వివరాలు సేకరించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాల కల్పనపై ఆరా తీశారు. పాటశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడి.. మెనూ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, పవన్ నాయక్, రంగినేని శ్రీనివాస్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

జీవో 49ని వెంటనే రద్దు చేయాలి : ఆదివాసీ సేన

గుడిహత్నూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఉనికి, మనుగడ, అస్తిత్వంను కొల్లగొట్టే టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ప్రాజెక్టు పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 49ని వెంటనే రద్దు చేయాలని, రద్దు చేస్తున్నట్లు మరొక జీవోను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జారీ చేయాలని ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు మొకాశి డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై మండల కేంద్రంలోని ఆదివాసి విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టైగర్ కన్జర్వేషన్ పేరుతో అటవీ సంపదను కార్పోరేట్ కంపెనీలు, పెట్టుబడి దారులకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మణిపూర్, ఛత్తీస్‌గడ్, తదితర రాష్ట్రాల్లో ఆదివాసీల హక్కులను తుంగలో తొక్కి అటవీ ప్రాంతాలను కార్పొరేట్ బడా బాబులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. దానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి జీవోను జారీ చేయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీవో 49ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు సేడ్మకి భీంరావ్, ఆదివాసి సేన నాయకులు వెడ్మ చంపత్ రావు, కోట్నక్ కేశవ్, గణేష్, ఆత్రం రవి, సోయం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావు

ఒకే గదిలో ఐదు తరగతులు!

- కుమ్మరితండాలో కొన్ని తరగతులకు గదిలో.. మరికొన్ని తరగతులకు వరండాలో విద్యా బోధన
- అదనపు భవనం నిర్మించినా.. ఇప్పటికీ అప్పగించని కాంట్రాక్టర్

5 లో

'మంత్రి సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ కేటాయించాలి'

నార్నూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతా ఆదివాసులపై పూర్తి అవగాహన ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్కకు అదనంగా గిరిజన సంక్షేమ శాఖ కేటాయించాలంటూ ఇందిరా ఫిలోసపి నార్నూర్ మండల కోఆర్డినేటర్ కుమ్ర సింధు ప్రభుత్వాన్ని ఆదివాసీల పక్షాన కోరారు. మంగళవారం మండలంలోని గుంజాల గ్రామంలో కుమ్రంభీం విగ్రహం దగ్గర ఆమె మాట్లాడారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంత చట్టాల గురించి పూర్తి అవగాహన ఉన్న మంత్రి ఉన్నారన్నారు. ఆదిసీలకు ఏం కావాలి? ఎలాంటి సంక్షేమ అవసరం తమ స్థితి గురించి అన్ని అంశాలు తెలుసు కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఈ శాఖ నీ అప్పజెప్పాలని కోరారు. వెంట ఆదివాసీ మహిళలు నాయకులు సంతోష్ మానే, ఇరాడే విఠల్, తదితరులు ఉన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

ప్రజల సమస్యలపై పట్టింపు కరువు

● సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్

ఇచ్చోడ, జూలై 1(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలం వెల్లదిస్తున్నారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సీపీఐ మండల 4వ మహాసభకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కళ్లెపెల్లి గంగయ్య, సభ్యులు రవి, వెంకటేష్, రాజ్‌కుమార్, లక్ష్మణ్, రాజేశ్వర్, సాయి, శివ, యోగేష్, సంజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

● సీపీఐ ఇచ్చోడ మండల నూతన కమిటీ ఎంపిక

ఇచ్చోడ: సీపీఐ పార్టీ ఇచ్చోడ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నామని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ తెలిపారు. 13 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నామని పార్టీ మండల కార్యదర్శిగా కళ్లేపల్లి గంగయ్య, సహాయ కార్యదర్శిగా దుబ్బాక అశోక్‌లను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి : సీఐటీయూ

ఉట్నూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఈనెల 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతంచేయాలని కోరుతూ ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న ఉట్నూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లకు సమ్మె నోటీసులు మంగళవారం అందించారు. ఉట్నూర్ మండలంలోని దంతన్‌పల్లి డాక్టర్ విజయలక్ష్మికి, హస్నాపూర్ డాక్టర్ సాయికుమార్‌కు, శ్యాంపూర్ డాక్టర్ సందీప్ కుమార్‌లకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందని ఆశన్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు అవుతుందని, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలం అయ్యిందన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, పీఎఫ్ఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, పనికి తగ్గ పారితోషకం ఇవ్వాలన్నారు. ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సైతం శోభ, అనిత, లక్ష్మి, స్వప్న, గంగమ్మ, జంగుబాయి, కాంత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బోథ్, జూలై 1(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. దీనిలో భాగంగా 'బాలికల భద్రత-సమాజ బాధ్యత' అనే అంశంపై చిత్ర లేఖనం కూడా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు.

'ఓర్వలేకనే అసత్య ఆరోపణలు'

సిరికొండ, జూలై 1(ఆంధ్రజ్యోతి): ప్రజాదరణ, తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కొందరు వ్యక్తులు నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని సిరికొండ మాజీ సర్పంచ్ ఓరుగంటి పెంటన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బోర్ బావి నిమిత్తం తమ సొంత స్థలంలోనే ప్రజల సౌకర్యార్థం బోర్ బావిని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఆ బోర్ బావి ఉపయోగంలో లేని కారణంగా ఆ స్థలాన్ని ఉపయోగించుకోవడం జరిగింది అని తెలిపారు. ఆ బోర్ బావి భూమి తమదేనని ఆయన స్పష్టం చేశారు.

యూరియా కొరత.. రైతుల ఆందోళన

● గోదాముల వద్ద పట్టా పాస్‌బుక్‌లతో క్యూలైన్‌లో రైతులు



పల్లి(బి)లో ఎరువుల కోసం పట్టా పాస్ బుక్‌లను క్యూ లైన్‌లో పెట్టిన రైతులు

తలమడుగు, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో యూరియా డీఏపీ కొరతతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నాయి. రైతులకు సరిపడా యూరియా డీఏపీ అందుబాటులో ఉంచడం లేదని మంగళవారం మండలంలోని పల్లి(బి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము వద్ద రైతులు యూరియా కోసం పట్టా పాస్ బుక్‌లతో గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడ్డారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులను అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ.. అవి ఇక్కడ అమలు కావడం లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా.. రైతులకు సరిపడా ఎరువులు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా కోసం వెళ్తే.. పట్టా పాస్ బుక్కు రెండు బ్యాగులు, మూడు బ్యాగులు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. సమృద్ధిగా వర్షాలు పడుతుండడంతో పత్తి పంటకు డీఏపీ యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు పంపిణీ చేయాలని వారు పేర్కొన్నారు. కాగా పల్లి (బి)లో ఎరువుల కొరత ఉన్న విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి సహకార సంఘం సీఈవో మోతే శ్రీనివాసులు, రైతులకు సరిపడా ఎరువులను పంపించి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఎరువుల గురించి రైతులు ఆందోళన అవసరం లేదని, రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. సహకార సంఘం అధికారుల సహకారంతో గ్రామాల్లో ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు.



ఝరి సహకార సంఘంలో ఎరువులను తనిఖీ చేస్తున్న ప్రమోద్‌రెడ్డి

● 'యూరియాపై ఆందోళన వద్దు'

తలమడుగు: మండలంలో ఎలాంటి యూరియా కొరత లేదని రైతులెవరూ ఆందోళన చెందవద్దని, అందుబాటులో 2,220 యూరియా బ్యాగులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాధికారి ప్రమోద్ రెడ్డి తెలిపారు. మండలంలోని పల్లి(బీ) ఝరి, సుంకిడి, తలమడుగు, కుచలాపూర్, బరంపూర్, ఆయా గ్రామాల్లోని ప్రాథమిక సహకార సంఘం ద్వారా అందిస్తున్న ఇరువురు గోదాములు అందుబాటులో ఉన్నాయన్నారు. మరో రెండు రోజుల్లో యూరియా డీఏపీ ఎరువులు వస్తున్నాయని రైతులు ఎరువుల గురించి ఆందోళన చెందాల్సింది లేదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా.. అధికారుల సంప్రదించాలని కోరారు. ఇప్పటికే రైతులకు సరిపడా ఎరువులను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఝరి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందిస్తున్న గోదాంలో తనిఖీ చేసి రైతులకు ఎరువుల అందించారు.

సమాజంలో వైద్యుల పాత్ర కీలకం : రిమ్స్ డైరెక్టర్

● ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా డాక్టర్స్ డే

ఆదిలాబాద్ అర్బన్, జూలై 1(ఆంధ్రజ్యోతి):సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో ఉందని, మంచి సేవలు అందిస్తూ మన్ననలు పొందాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్‌రాథోడ్ అన్నారు. మంగళవారం రిమ్స్ ఆడిటోరియంలో బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రిమ్స్ డైరెక్టర్ హాజరయ్యారు. ముందుగా వైద్య రంగంలో డాక్టర్లు అందిస్తున్న తీరును వక్తలు అభినందించారు. అనంతరం డైరెక్టర్‌తో పాటు పలువురు వైద్యులను సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ సమాజంలో వైద్యులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దేవుడి తర్వాత ప్రజలు వైద్యులనే నమ్ముతారని అన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా రోగుల ప్రాణాలను కాపాడారని గుర్తు చేశారు. అసలైన హీరోలు వైద్యులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కళ్యాణ్ రెడ్డి, డాక్టర్ శిరీష్, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్: మండల కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యులను సరస్వతీ జ్ఞాన విద్యాలయం విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులను శాలువాల తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాజమౌళి, ఉపాధ్యాయులు రాథోడ్‌గోవర్ధన్, రమ్య, వైష్ణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మావల: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వరాజ్. డాక్టర్ ఆశా కిరణ్, స్పెషల్ ఆఫీసర్ పద్మ భూషణ్ రావులను సన్మానించారు. మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద అశోక్, ప్రధాన కార్యదర్శి భగవన్ దాస్, జోనల్ చైర్మన్ కె. ప్రకాష్, రూరల్ మండల విద్యాధికారి కంటే నర్సయ్య, పి.నరేందర్, ప్రేమ్‌రాజ్ గౌడ్, కరీంఅలీ, డాక్టర్ శ్రీధర్, హెల్త్ సూపర్‌వైజర్స్ బొమ్మెత సుభాష్, ఆడే సురేష్, శ్యామల, శకుంతల, మేరీ, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నిషన్‌లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్: హోమియోపతి వైద్యం వల్ల ఎంతటి మొండి వ్యాధులైన నయం అవుతాయని హోమియోపతి వైద్యులు డాక్టర్ రవీంద్ర బాబు పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేదం పాఠశాల విద్యార్థులు డాక్టర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సైడ్ ఎఫెక్టు లేకుండా వ్యాధులు నయమవుతాయన్నారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలాగే, సమాజంలో డాక్టర్లు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలను కాపాడుతుంటారని వారు సమాజానికి దైవం లాంటి వారిని నాగభూషణం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం విద్యార్థులతో కలిసి స్థానిక వైద్యులు సంధ్యారాణి, రవీంద్ర ప్రసాద్, విశ్వనాథ్‌లను సన్మానించారు. అంతేకాకుండా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రిమ్స్ ఆస్పత్రి వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా బోథ్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెరుపు భోజన్న మాట్లాడుతూ డాక్టర్ పునర్జన్మను ప్రసాదించే దేవుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంకా.. సాధారణమే!

(3వ పేజీ తరువాయి...)

రైతుల్లో ఊగిసలాట కనిపిస్తుంది. వరి నారును పోసుకునేందుకు ఆలోచించాల్సిన పరిస్థితి ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కొన్ని పంటల సాగుకు అదునుదాటి పోవడంతో ఆందోళన వ్యక్తమవుతుంది. ప్రస్తుతం విత్తనాలను విత్తిన రైతులు పంటలలో కలుపు తీయడం, ఎరువులు వేయడం, రసాయన మందుల పిచికారి చేయడం లాంటి పనుల్లో నిమగ్నమయ్యారు.

ఉట్నూర్‌లో బీసీ, ఎస్సీ మేనేజ్‌మెంట్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలి : బీఆర్ఎస్వీ

ఉట్నూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కళాశాలవిద్య అభ్యసిస్తున్న డిగ్రీ, ఇంటర్ విద్యార్థుల కోసం బీసీ, ఎస్సీ విద్యార్థుల మేనేజ్‌మెంట్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ని కలిసి విజ్ఞాపన పత్రం అందించామన్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రం అయిన ఉట్నూర్ పరిసర ప్రాంతాలలోని గ్రామాలలో ఉండే పేద మరియు మధ్య తరగతి విద్యార్థులు ఇంటర్, డిగ్రీ, ఇతర చదువుల కొరకు ఉట్నూర్ వస్తుంటారని, ఈ విద్యార్థులు ప్రతీరోజు విద్యార్థులు ఇంటి నుంచి బయలుదేరి రావడం పోవడం చాలా ఇబ్బందిగా మారిందన్నారు. బీసీ విద్యార్థులు గాని ఎస్సీ విద్యార్థులు గాని చదువుకోవడానికి ఉట్నూర్ కళాశాలలో అడ్మిషన్స్ కూడా చాలా మంది తీసుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఎస్సీ బీసీ మేనేజ్‌మెంట్ హాస్టళ్ల మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట బీఆర్ ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ బుట్టి శివకుమార్, తదితరులు ఉన్నారు.

'సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి'

ఆదిలాబాద్ అర్బన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): పాశంమైలారంలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం పై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయాలని మంగళవారం ఆదిలాబాద్‌లో సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన సమయం లో ఫ్యాక్టరీలో 150 మంది కార్మికులు పనిలో ఉన్నారన్నారు. తీవ్రంగా క్షతగాత్రులైన కార్మికులకు ఒకరికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఇందులో నర్సింగ్, దేవిదాస్, ఆర్కశేషరావు, రాజు, తౌఫిక్, శంషీర్, అజీమ్, మహేందర్, రాకేష్, అశోక్, ఉల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

'ఆత్మగౌరవ దండోర జెండాను ఎగరేయాలి'

బజార్‌హత్నూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం పురస్కరించుకుని గ్రామ గ్రామాన మాదిగ జాతి ఆత్మగౌరవ దండోర జెండాను ఎగరేసి ఆవిర్భావ ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 జూలై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోర ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ విజయాన్ని సాధించారన్నారు. అందు కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ కారులు, శ్రేణులు అన్ని మండలాల ఇన్‌చార్జీలు విధిగా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవాలన్నారు. మండల అధ్యక్షుడు అనిల్ మాదిగ, అధికార ప్రతినిధి, సాయిమాదిగ, ప్రచార కార్యదర్శి భూమన్న మాదిగ, తదితరులున్నారు.

రాథోడ్ సందీప్ మరణం బాధాకరం : ఆడె

నేరడిగొండ, జూలై 1(ఆంధ్రజ్యోతి): రాథోడ్ సందీప్ మరణం బాధాకరమని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని సవర్గాం గ్రామానికి చెందిన ఇందల్ నాయక్ కొడుకు సందీప్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. గజేందర్ ఇంటికెళ్లి పరామర్శించారు. ఆయన వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆడె వసంత్ రావు, సీనియర్ నాయకులు గుడాల శేఖర్, యువ నాయకులు ఎండీ సద్దాం, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

ముసురేసిన ఆకాశం.. మురిసిన రైతాంగం



భైంసా, జూలై 1 (ఆంధ్రజ్యోతి): డివిజన్ వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం నుంచి ముసురు వర్షం కురిసింది. మధ్యాహ్నం 1.30 ప్రాంతంలో ప్రారంభమైన ముసురు వర్షం ప్రభావం రాత్రి వరకు కొనసాగింది. గత కొంత కాలంగా వరుణుడి కరుణ లేక తడులు అందక వాడుబారి పోతున్న వివిధ పైర్ల మొలకలకు ముసురు వర్షంతో జీవం పోసినట్లయింది. ఒక మాదిరిగా కురిసిన మోస్తారు ముసురు వర్షంతో పంటచేలలో పని చేస్తున్న అన్నదాతలు, వ్యవసాయ కూలీలు తడిసి ముద్దయ్యారు. వారంతా తమ తమ పనులను నిలిపివేసి ఇళ్లకు తిరుగుముఖం పట్టారు.ఇక సాయంత్రం విద్యా సంస్థల పని వేళలు ముగిసిన తరువాత విద్యార్థులు ముసురు వర్షంతో తడుస్తూ ఇళ్లకు పయనమయ్యారు. వీధి వ్యాపారులు తాము విక్రయించే సామాగ్రి, కూరగాయలు తదితర వాటిని తడిసిపోకుండా కాపాడుకునేందుకు అవస్థలు పడ్డారు. కమ్ముకున్న మేఘాలతో మధ్యాహ్నం వేళ నుంచే వాతవరణమంతా చీకటి పరిస్థితిని తలపించింది. ముసురు వర్షంతో అన్నదాతల ఆనందానికి అవదుల లేకుండా పోయింది.

నిర్మల్ జిల్లాలో కురుస్తున్న వర్షాలు

నిర్మల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సగటు వర్షపాతం 4.1 మిల్లీమీటర్లు కాగా, దస్తురాబాద్ మండలంలో అత్యధికంగా 8.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇదిలా ఉండగా జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టు అయిన కడెం రిజర్వాయర్ ఎగువ ప్రాంతం నుంచి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700ల అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 980.425 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి 348 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది.

ముథోల్ నియోజకవర్గంలో..

ముథోల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌తో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురిసింది. మొన్నటి వరకు వర్షం కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఈ కురిసిన వర్షం రైతున్నలకు సంతోషాన్ని కలిగించింది. ఇక్కడి ప్రాంతంలోని ఆయా మండలాల్లో గల రైతులు కొందరు విత్తనాలు విత్తగా మరికొందరు విత్తేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే మొన్నటి వరకు వర్షం కురియకపోవడంతో ఆందోళన చెందారు. ప్రతి రోజు వర్షం కోసం ఆకాశం వైపు ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఈ కురిసిన వర్షం రైతన్నలకు సంతోషాన్ని కలిగించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు వర్షం కురవడం వలన పంటలకు మేలు కలిగిందని రైతులు హర్షం వ్యక్త పరుస్తున్నారు.

చెట్ల పెంపకంతో అనేక లాభాలు

కుంటాల, జూలై, 1 : (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంపకం చేపడితే భవిష్యత్ తరాలకు ఎన్నో లాభాలు చేకూరే అవకాశం ఉందని డీఎల్‌పీవో సుదర్శన్ అన్నారు. మంగళవారం కుంటాల మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో గల బృహత్ పల్లె ప్రకృతి వనం, ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ నర్సరీలలో మొక్కల పెంపకం, నాటిన మొక్కల సంరక్షణ తదితర వాటిని ఆయన పరిశీలించారు. ఈయన వెంట ఎంపీవో రహీం, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌ల అందజేత

ముథోల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి శివరెడ్డి ఆధ్వర్యంలో 26 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేశారు.

పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, స్టేషనరీ సామగ్రిని

అధిక ధరలకు విక్రయించొద్దని ఆదేశాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్త

నర్సాపూర్(జి), జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) సాయన్న, నర్సాపూర్(జి) పరిధిలోని పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, ఇతర స్టేషనరీ సామాగ్రిని అధిక ధరలకు విక్రయించడాన్ని తక్షణమే నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ప్రచురితమైన 'పాఠ్య పుస్తకాలు అధిక ధరలకు విక్రయస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి' అనే కథనానికి స్పందించిన ఆయన సోమవారం ఆదేశిస్తూ నోటీసు ఇచ్చారు.



రాంపూర్ సెయింట్ థామస్ పాఠశాలకు ఇచ్చిన నోటీసు

విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించిన ఎంఈవో కార్యాలయం, రాంపూర్‌లోని సెయింట్ థామస్ హైస్కూల్‌తో సహా పలు పాఠశాలలకు నోటీసులు పంపింది.

తల్లిదండ్రులపై ఆర్థికభారాన్ని తగ్గించి, పారదర్శకతను పెంచేందుకు ప్రైవేట్ పాఠ శాలలు పుస్తకాలను అధిక ధరలకు విక్రయించడాన్ని విద్యాశాఖ నిషేధించిందని ఎంఈవో సాయన్న పునరుద్ఘాటించారు. ఆయన ఆదేశాల ప్రకారం పాఠశాలలు తక్షణమే అధికధరల విక్రయాలను నిలిపి వేయాలి. తల్లిదండ్రులను ఓపెన్ మార్కెట్‌లో సూచించిన సిలబస్ ప్రకారం పుస్తకాలు కొనుగోలు చేయడానికి అనుమతించాలి. ఈ నోటీసు అందిన 2 పనిదినాల లోపు ఎంఈవో కార్యాలయానికి సమ్మతి నివేదిక సమర్పించాలి. ఈ ఆదేశాలను పాటించని పక్షంలో సంబంధిత పాఠశాలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఎంఈవో సాయన్న హెచ్చరించారు. జూన్ 30, 2025న సెయింట్ థామస్ హైస్కూల్‌కు ఈ నోటీసు అందించారు.

నిర్మల్ జిల్లాలో ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం



వైద్యుడిని సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లో తెలంగాణ డయాగ్నొస్టిక్ అసోసియేషన్ (టీడీఏ) నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా వైద్యులకు జిల్లా ల్యాబ్ టెక్నీషియన్స్ టీడీఏ సభ్యులు ఎల్లప్పుడు అండగా ఉంటూ సమాజంలో వాళ్ల వృత్తిపరమైన సేవలే కాకుండా పలు రంగాల్లో సేవలందిస్తూ ఎందరికో ఆదర్శంగా ఉంటున్నారని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నిర్మల్ జిల్లా వైద్యుల సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎంసీ ప్రిన్సిపాల్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గోపాల్‌సింగ్‌లు మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు సమయంలో, తర్వాత కూడా జిల్లా వైద్యులు వైద్యసిబ్బంది వారి సహకారాన్ని అందించడం ఎంతో అభినందనీయమన్నారు. స్థానిక ఐఎంఏ భవనంలో డాక్టర్ అప్పాల కావేరి ప్రాంగణంలో డాక్టర్స్ డే సంబరాలకు డీఎం అండ్ హెచ్‌వో డా. కే.రాజేందర్, ఐఎంఏ నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే.మురళీధర్, ఐఏపీ అధ్యక్షులు డాక్టర్ అప్పాల చక్రధారి, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ గోపాల్‌సింగ్, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ సునీల్ రాథోడ్, డీసీహెచ్ఎస్ డాక్టర్ బి.సురేష్, ఎన్‌డీఏ అధ్యక్షులు డాక్టర్ సుభాష్‌రావు, ఫిజీషియన్ అధ్యక్షులు డాక్టర్ దామెర రాములు, ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ జి. రమేష్, డాక్టర్ యు. రామకృష్ణ, డాక్టర్ యు. కృష్ణంరాజు, డాక్టర్ నీలిమ వేణుగోపాలకృష్ణ, నిర్మల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యు. శోభ సుభాష్ రావు, డాక్టర్ రమణ గౌడ్, డాక్టర్ చంద్రిక అవినాష్, డాక్టర్ గుండయ్య, డాక్టర్ కావేటి శ్రీకాంత్, నాగ రంజిని, డాక్టర్ సుజనిత వరుణ్, తదితర స్థానిక వైద్యులంతా పాల్గొన్నారు.

ముస్లిం ఏక్తా సంఘం ఆధ్వర్యంలో సన్మానం

నిర్మల్ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ వేణుగోపాలకృష్ణకు ముస్లిం ఏక్తా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసినట్లు సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఎప్పుడు ప్రజలకు సేవలు చేస్తున్నారని గతంలో కరోనా సమయంలో కూడా తమవంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. తాను ఎన్నోసార్లు రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులు సాజిద్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఫాజిల్ హాస్మి, ఇమ్రాన్, ఉదయ్, తదితరులు ఉన్నారు.

వైద్యవృత్తిలోకి వచ్చే అదృష్టం దక్కడం పూర్వజన్మ సుకృతం

ఖానాపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : వైద్యవృత్తిలోకి వచ్చే అదృష్టం దక్కడం పూర్వజన్మ సుకృతమని ఖానాపూర్ తహసీల్దార్ సుజాత అన్నారు. మంగళవారం 'లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత' ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వైద్యుల దినోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటస్వామి అధ్యక్షతన వైద్యులకు ఘన సన్మానం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీమాధవ్, డాక్టర్ సువర్ణరెడ్డితో పాటు 10 మంది ప్రభుత్వ వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాచమల్ల రాజశేఖర్, కోశాధికారి పీసర రాంచందర్, డీసీలు కారింగుల వెంకటేశ్వర్లు, కొండాడి శ్రీనివాస్ రావు, డైరెక్టర్ మహాజన్ జితేందర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ గాండ్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముథోల్‌లోని కంటి ఆసుపత్రిలో..

ముథోల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని భోస్లే గోపాలరావు కంటి ఆసుపత్రిలో మంగళవారం డాక్టర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది కలిసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు సమాజానికి అందించే సేవలను గుర్తించి డాక్టర్‌లకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ రోహన్, డాక్టర్ గౌరీ, డాక్టర్ కస్తూరి, డాక్టర్ హారికల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతతోనే ఉజ్వల భవిష్యత్తు

● శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యా పీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు



మాట్లాడుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యా పీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎస్. రవీందర్

భైంసా, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : నేటి పోటీతత్వ యుగంలో సృజనాత్మకత ధోరణి విధానాలతో ముందుకు సాగితే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు చేకూరుతుందని శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యా పీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎస్. రవీందర్ అన్నారు. మంగళవారం భైంసాలోని గుజిరిగల్లీ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు దైవ, దేశభక్తిని అలవర్చుకుంటు సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. బాల్య దశ నుండే మహనీయుల చరిత్రలను తెలుసుకుని వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఇందులో జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్, కార్యకారిణి డా. నగేష్, ప్రతినిధులు శివకుమార్ బచ్చువార్, నూకల సురేష్, గుజ్జల్‌వార్ లక్ష్మణ్, బన్నెల్లి సుదర్శన్, పెండెపు కాశీనాథ్, తోట రాము, పెరుగు నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో శ్రమిస్తేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు

ఖానాపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశలో శ్రమిస్తేనే భవిష్యత్తులో ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరవచ్చునని మస్కాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి రాములు అన్నారు. మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం మస్కాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 565, 564 మార్కులతో వరుసగా మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన కట్టెకోల శ్రీవల్లి, జూజారే రాజులకు రూ. 2016 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, మస్కాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి బలగం రాజన్న, సభ్యులు అంబటి గంగన్న, చిలుకూరి విజయ ప్రకాష్, చిలుకూరి వెంకట రాములు, సి. హారిక, మైలారపు భూమన్న, వెన్నం అంజయ్య, తొంటి శంకర్, జాడి శ్రీనివాస్, కుర్రశేఖర్, షేక్‌ఇమ్రాన్, శోభారాణి, పుప్పాల స్వప్న, తదితరులున్నారు.

వందశాతం ఉత్తీర్ణతలో ఉపాధ్యాయుల సమష్టి కృషి

కుభీర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిగ్వాలో మంగళవారం పాఠశాలలో పదోతగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామానికి చెందిన జాడే లక్ష్మణ్ అనే ఉపాధ్యాయులు నగదు పారితోషికము అందజేశారు. భైంసాలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన చెందిన విద్యార్థులు అంజలి, వైష్ణవిలో పదో తరగతి ఫలితాల్లో భాగంగా పాఠశాలలో ప్రథమ , ద్వితీయ స్థానంలో నిలవగా వారికి నగదు పారితోషికం అందజేశారు. అదే విధంగా నిగ్వా పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు మంజూరుపై హర్షం

ముథోల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ మండలంలోని బ్రహ్మన్‌గాం లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై బ్రహ్మన్‌గాం మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.







బాసర క్యాంపస్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు (ఫైల్)

నిర్మల్ లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కార్మికులు(ఫైల్)

అధికారుల సాక్షిగా..

ట్రిపుల్ ఐటీలో శ్రమదోపిడీ

● బాసర ట్రిపుల్ ఐటీలో కార్మికుల కష్టాలు ● జీతభత్యాల కోసం ఆందోళన బాట ● ప్రశ్నించిన కార్మికులపై కక్షసాధింపు ● చోద్యం చూస్తున్న కార్మికశాఖ

బాసర, జూలై 1 (ఆంధ్రజ్యోతి): బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో ప్రైవేటు సంస్థ కార్మికుల కష్టాన్ని దోచేస్తోంది. అధికారుల సాక్షిగా కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారు. అధికారుల మౌనం కాంట్రాక్టు సంస్థకు ఇష్టారాజ్యమైపోయింది. తప్పనిపరిస్థితుల్లో కార్మికులు తమ సమస్యలపై పోరుబాట పట్టారు. గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తున్నారు. జిల్లా కార్మికశాఖ, యూనివర్సిటీ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ ఎదుట తమ గోడును వినిపించారు. అయినా కాంట్రాక్టు సంస్థ తీరులో మార్పులేదు. ఇటీవలే కార్మికులు రాష్ట్ర కార్మికశాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. కార్మికులు పోరాడుతున్న అధికారుల అండదండలతో కాంట్రాక్టు సంస్థ ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. ముందుండి పోరాడిన కార్మికులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు.



ట్రిపుల్ ఐటీ క్యాంపస్

పని ఎక్కువ.. జీతం తక్కువ

9వేల మంది విద్యార్థులు చదువుకునే ఈ క్యాంపస్‌లో అధికారులు పారిశుధ్య నిర్వహణను ప్రైవేటు సంస్థకు అప్పగించారు. విద్యార్థుల వసతిగృహాలతోపాటు తరగతి గదులు కార్యాలయాల, యూనివర్సిటీ పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి. 210 మంది కార్మికులు పనిలో ఉండాల్సి ఉండగా.. 120-140 మందితో పనిచేయిస్తున్నట్లు కార్మికులు పేర్కొంటున్నారు. కార్మికులకు అటెండర్, ఆఫీస్‌బాయ్ వంటి ఇతర పనులను అప్పగిస్తున్నారు. దీంతో పనిచేసేవారు మరింత తగ్గిపోయి పని భారం పెరిగిపోతోంది. యూనివర్సిటీ నుంచి మాత్రం సదరు కాంట్రాక్టు సంస్థ మొత్తం మందికి పూర్తిస్థాయిలో బిల్లులు పొందుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయం యూనివర్సిటీ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది.

పే స్లిప్స్ ఇవ్వకుండా..

కాంట్రాక్టు నిబంధనల ప్రకారం ప్రతీనెల చెల్లింపులకు సంబంధించి కార్మికులకు పే స్లిప్స్ ఇవ్వాలి. పని చేసిన రోజులు, జీతభత్య వివరాలు వంటికి పూర్తిగా అందులో ఉంటాయి. కాంట్రాక్టు సంస్థ ధ్రువీకరించి ఇచ్చే ఈ స్లిప్పు ఆధారంతో కార్మికులు ఏదైనా అన్యాయం జరిగితే అడిగే అవకాశం ఉంటుంది. గత నాలుగేళ్ల నుంచి సంస్థ కార్మికులకు పే స్లిప్స్ ఇవ్వడం లేదు. కార్మికుల డిమాండ్‌లో ఇదే అంశం ప్రధానమైంది. పే స్లిప్స్ ఇవ్వని కారణంగా ఎక్కువరోజులు చేసినా.. తక్కువ రోజులు చేసినట్లు కోత విధిస్తున్నారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కార్మికులకు యూనిఫాం, గ్లౌజ్‌లు వంటివి కూడా అందించడం లేదు.

చెల్లింపులు లేవు..

కాంట్రాక్టు పొందిన సంస్థ కార్మికులకు ప్రయోజనాలకు సమకూర్చడం లేదు. జీతభత్యాలను సమయానికి చెల్లించడం లేదు. జీతాలైతే రెండు, 3నెలలు ఆలస్యం అవుతోంది. ఈ విషయమై కార్మికులు అనేకసార్లు ఆందోళన చేపట్టారు. రెండేళ్ల నుంచి వీడీఏ చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని కార్మికులు పేర్కొంటున్నారు. ఒక్కో కార్మికునికి 30వేల వరకు వీడీఏ చెల్లింపులు రావాలల్సి ఉందని చెప్తున్నారు. అంతేగాక ఈఎస్ఐ, ఈపీఎఫ్ కార్మికులకు పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు. కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యం కారణంగా కార్మికులు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అదే విధంగా మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వడం లేదని కార్మికులు చెప్తున్నారు.

అధికారుల మౌనం

సుమారు 150మంది కార్మికులను ఒక ప్రైవేటు సంస్థ ఇబ్బంది పెండుతుంటే.. చర్యలు తీసుకునే అధికారి నిర్మల్ జిల్లాలో కరువయ్యారు. అసలు ట్రిపుల్ ఐటీ అధికారులైతే.. కార్మికుల సమస్య పరిష్కార బాధ్యత తమది కాదన్నట్లు వారి వ్యవహారశైలి కనిపిస్తోంది. నిబంధనలు విధించి టెండర్ నిర్వహించిన యూనివర్సిటీ అధికారులు ఆ నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. టెండర్ సమయంలో స్పష్టంగా కాంట్రాక్టు సంస్థ కార్మికులకు చెల్లించాల్సిన జీతభత్యాల గురించి పేర్కొన్నారు. అదే నిబంధనల ప్రకారం యూనివర్సిటీ కాంట్రాక్టు సంస్థకు ప్రతీనెల రూ.లక్షల్లో బిల్లులు చెల్లిస్తోంది. కానీ కార్మికుల విషయంలో మాత్రం యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకపోవడం పెద్దసమస్యగా మారింది. కాంట్రాక్టును రద్దుచేసి సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టే అధికారాలు ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక కార్మికశాఖ అధికారుల తీరు చూస్తుంటే.. జిల్లాలో ఆ శాఖ అధికారులు ఉన్నారా అనే అనుమానం కలుగకమానదు. కాంట్రాక్టు సంస్థ కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సమక్షంలో ఏప్రిల్ రెండో వారంలో కార్మికులకు పెండింగ్ జీతభత్యాలన్నింటినీ చెల్లింపు విషయంలో హామీఇచ్చింది. కానీ అందులో ఏది కూడా ఇప్పటివరకు అమలు జరుగలేదు. కాంట్రాక్టు సంస్థ కార్మికశాఖను ఖాతరు చేస్తున్నట్లు కనిపించడం లేదు. కార్మికులకు సంబంధించిన పీఆర్వో ద్వారా యూనివర్సిటీ అధికారులను సంప్రదించగా.. ఎలాంటి సమాధానం రాలేదు.

కార్మికులపై కక్ష సాధింపు

తమకు రావాల్సిన ప్రయోజనాల కోసం ప్రశ్నించిన వారిపై కాంట్రాక్టు సంస్థ కక్ష్య సాధింపు చర్యలకు దిగుతోంది. చిన్న కారణాలతో పనిలోంచి తీసేస్తోంది. కార్మికుల ఐక్యతను దెబ్బతీసే చర్యలకు పూనుకుంటుంది. దీంతో ఉపాధి కోల్పోతామనే భయంతో కార్మికులు వ్యక్తిగతంగా బయటకు తమ సమస్యలను బహిర్గతం చేయలేకపోతున్నారు. ఉమ్మడి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు మీడియా ముందు సమస్యలను చెప్పలేని పరిస్థితి నెలకొంది.

మాకు ఏమీ తెలియదు: భైంసా కార్మిక శాఖ అధికారులు

ట్రిపుల్ ఐటీలో కార్మికుల కష్టాల గురించి తమకు ఏమీ తెలియదు. డిప్యూటీ కమిషనర్ చూసుకుంటున్నారు. ట్రిపుల్ ఐటీ కార్మికులకు సంబంధించి ఏదైనా.. సరే వారినే అడిగి తెలుసుకోండి.

కార్మికుల సమస్యలపై చర్యలు

● యూనివర్సిటీ అధికారులు

కార్మిక సమస్యల గురించి యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కార్మికులకు అన్యాయం జరుగకుండా వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఒక వీడీఏ చెల్లించినట్లు తెలిపారు. పెండింగ్ వీడీఏల చెల్లింపులు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యమే

● రాధాకృష్ణ, ఆల్ ఇండియా కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్షులు



యూనివర్సిటీ అధికారులు కాంట్రాక్ట్ సంస్థ కలిసి కార్మికులకు నష్టం చేస్తున్నారు. కార్మికులకు రావాల్సిన ప్రయోజనాలను ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా కార్మికులకు డీఏ ఇవ్వకపోవడం ఎక్కడ చూడలేదు. ఇకనైనా యూనివర్సిటీ అధికారులు కార్మికులకు న్యాయం చేయాలి.

కేజీబీవీ జూనియర్ కళాశాల విద్యార్థులకు

అందని పాఠ్యపుస్తకాలు

● జిల్లాలో 16 కేజీబీవీల్లో ఇంటర్ విద్య
● తరగతులు ప్రారంభమై 20 రోజులు అవుతున్నా అందని పుస్తకాలు



భైంసా కేజీబీవీలో జరుగుతున్న ఇంటర్ విద్యా బోధన

భైంసా, జూలై1 (ఆంధ్రజ్యోతి): కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లోని జూనియర్ కళాశాలల్లో పాఠ్య పుస్తకాలు లేకుండానే బోధన జరుగుతోంది. కళాశాలలు ప్రారంభమై 20 రోజుల కాలం దాటినా పాఠ్యపుస్తకాల సరఫరా కాలేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పాఠ్యపుస్తకాల సరఫరా, పంపిణీ ప్రక్రియ పూర్తయ్యే దశకు చేరుకోగా కేజీబీవీల్లో మాత్రం ఇంకా పాఠ్య పుస్తకాల సరఫరా ప్రారంభానికే నోచుకోలేదు.

జిల్లాలో 16 కేజీబీవీల్లో ఇంటర్ విద్య

జిల్లాలో 18 కేజీబీవీలు ఉండగా ఇందులో కల్లూర్, తానూర్ కేజీబీవీలు మినహా మిగతా 16కేజీబీవీలో ఇంటర్ విద్య కొనసాగుతోంది. గత సంవత్సరం వరకు 12 కేజీబీవీల్లో ఇంటర్ విద్య సాగగా ప్రస్తుత విద్యా సంవత్సరములో కుబీర్, లోకేశ్వరం, సోన్, నిర్మల్ రూరల్ కేజీబీవీల్లో కొత్తగా ఇంటర్ విద్యను ప్రారంభించారు. దీంతో జిల్లాలోని 16 జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్య కొనసాగుతుండగా ప్రథమ సంవత్సరములో 966 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరములో 707 మంది విద్యార్థులు కలిపి మొత్తం 1,673 మంది విద్యార్థులు ఇంటర్ చదువును అభ్యసిస్తున్నారు.

ప్రారంభమైన తరగతులు

జిల్లాలోని కేజీబీవీలు గతనెల 12న తెరుచుకోగా ఇంటర్ తరగతులు 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. అయితే పాఠ్యపుస్తకాలు లేకుండానే విద్యాబోధన కొనసాగుతోంది. కేజీబీవీలుతెరుచుకోక ముందే పాఠ్య పుస్తకాల పంపిణీ చేపడుతామన్న ప్రభుత్వ ప్రకటన అమలుకు నోచుకోలేదు. ఇప్పటికీ పాఠ్యపుస్తకాల సరఫరా కాలేదు. అయితే తరగతులు కొనసాగుతున్న దృష్ట్యా బోధించిన పాఠ్యాంశాలు చదువుకుందామనుకుంటే పాఠ్య పుస్తకాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు పాఠ్య పుస్తకాల విషయంలో అడిగితే ఏం చెప్పాలో తెలియని అయోమయ పరిస్థితులను ఆయా కేజీబీవీల ప్రిన్సిపాళ్లు, ప్రత్యేకాధికారులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇకనైనా కేజీబీవీల్లోని ఇంటర్ విద్యార్థులకు కాలయాపనకు తావులేకుండా పాఠ్య పుస్తకాల పంపిణీని సత్వరమే చేపట్టాలని పోషకులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.



భైంసాలోని కేజీబీవీ కళాశాల భవనం

ఏజెన్సీ ప్రాంతాల్లో అకాడి పూజలు

బజార్‌హత్నూర్, జూలై1 (ఆంధ్రజ్యోతి): బజార్‌హత్నూర్ మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన గోండుగూడాలో ఆదివాసీ సాంప్రదాయం అకాడి పూజలు ప్రారంభమయ్యాయి. అడవిలో వనదేవతకు మొక్కులు చెల్లించుకుంటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండలంలోని అనంతపూర్ గ్రామస్థులు మంగళవారం గ్రామపటేల్ సిడాం హీరాలాల్ ఆధ్వర్యంలో అకాడి ప్రత్యేక పూజలు చేశారు. ఈ అకాడి పూజల తర్వాతనే అడవిలో దొరికే టేకు ఆకులను, ఆకు కూరలను వినియోగించుకునే సాంప్రదాయం అనాదిగా వస్తోందని తెలిపారు. అడవిలోకి వెళ్లే పశువులకు ఎలాంటి హాని జరగకూడదని, వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు. అకాడి రాజుల్ పేన్, ఎత్మాసూర్ దేవలకు నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం వేళలో దండారి డప్పులతో దండారి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం అందరూ కలిసి వన భోజనాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో మహాజన్ కొడెంగాభీంరావ్, దేవారి ఆత్రంజంగు, సిడాం మాణిక్ రావ, గ్రామస్థులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

● భైంసా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మోహన్ రావ్ పాటిల్



వైద్యుల దినోత్సవంలో పాల్గొన్న వైద్యాధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

భైంసా, జూలై1: ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించే వైద్యుల సేవలు వెలకట్టలేనివని భైంసా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కదం మోహన్ రావ్ పాటిల్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భైంసా ఏరియా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యాధికారులను సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వైద్యుడు ప్రత్యేక్ష దైవంతో సమానమని కొనియాడారు. సమాజంలో ప్రతిఒక్కరికీ వారు ఎంచుకున్న వృత్తిలో విధులు నిర్వర్తించేందుకు నిర్దిష్టమైన సమయం ఉంటుందని, కానీ వైద్యులకు మాత్రం అలాంటి వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. అవసరాన్నిబట్టి 24 గంటలు సేవలు అందించేందుకు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వైద్య వృత్తికే జీవితాన్ని అంకితం చేసి సేవలందిస్తున్న వైద్యులను ప్రత్యక్ష దైవాలుగా భావించి సత్కరించుకోవడం అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యులు నిత్యం ఎంతో మంది బాధితులకు వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నేరవేరుస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.కాశీనాథ్‌తోపాటు వైద్యాధికారుల అందరికీ ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు సోలంకే శేష రావ్ పాటిల్, శివబచ్చువార్, బోస్లే నందకిషోర్, డా.ముత్యంరెడ్డిల పాల్గొన్నారు.





వరండాలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

కాంట్రాక్టర్ అప్పగించని అదనపు తరగతుల భవనం

ఒకే గదిలో ఐదు తరగతులు!

● కొన్ని తరగతులకు గదిలో.. మరికొన్ని తరగతులకు వరండాలో విద్యాబోధన ● అదనపు భవనం నిర్మించిన అప్పగించని కాంట్రాక్టర్

ఉట్నూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఐదు తరగతులు ఉన్న పాఠశాలలో ఒకే గది దిక్కయ్యింది. ఆ ఒకే గదిలోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారు. గది బయటి వరండాల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి అదనపు గది నిర్మించిన సదరు కాంట్రాక్టర్ భవనం అప్పగించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

ఒకటి, రెండు తరగతులకు వరండాలో బోధన

ఉట్నూర్ మండలంలోని కుమ్మరి తండా గ్రామంలోని చిన్నారులకు విద్యబుద్దులు నేర్పించడానికి గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు పంపిస్తున్నారు. ఐదు తరగతుల విద్యార్థులు కోసం ఇద్దరు ఉపాధ్యాయులను అధికారులు నియమించారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 35 మంది విద్యార్థులు ఉండడంతో ఒకటి, రెండు తరగతులను వరండాలో ఒక ఉపాధ్యాయుడు, మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు గదిలో కూర్చొ బెట్టి మరో ఉపాధ్యాయుడు పాఠాలు చెప్తున్నారు. ఒక గదిలో మూడు తరగతుల విద్యార్థులు కూర్చుని పాటలు వినడం ఇబ్బందిగా ఉందని విద్యార్థులు చెప్తున్నారు.



ఒకే గదిలో కూర్చుని చదువుకుంటున్న మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులు

నూతన భవనం అప్పగించని కాంట్రాక్టర్

కుమ్మరితండా గ్రామస్థుల కోరిక మేరకు మండల విద్యాధికారులు జిల్లా విద్యాశాఖ అధికారుకు ప్రతిపాదనలు పంపించడంతో ప్రభుత్వం రూ.14 లక్షలతో 'మన ఊరు మనబడి' కార్యక్రమం ద్వారా అదనపు గది నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పనులు చేపట్టి పూర్తి చేసినప్పటికీ ఏడాది కాలంగా నిధులు రాక పోవడంతో సదరు కాంట్రాక్టర్ నిర్మాణం పూర్తి అయిన పాఠశాల భవనాన్ని పాఠశాలకు అప్పగించలేదు. పాఠశాల ఆవరణలో అదనపు గది నిర్మాణం జరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని విద్యార్థులు ఉపాధ్యాయులు వాపోతున్నారు.

భవనంలో ఇతరులు నివాసం?

పాఠశాల విద్యార్థుల కోసం నిర్మించిన భవనాన్ని సదరు కాంట్రాక్టర్ తన బంధువులుకు ఇచ్చినట్లు తెలుస్తోంది. వారు కొత్త ఇంటిని నిర్మించుకోవడంతో అది పూర్తయ్యేవరకు వారికి పాఠశాల భవనం అ ప్పగించినట్లు గ్రామస్థుల ద్వారా తెలుస్తోంది. విద్యార్థుల ఇబ్బందు ల దృశ్య జిల్లాధికారులు నిర్మాణం పూర్తిఅయిన పాఠశాల భవనా న్ని నిర్మాణం పూర్తిచేసిన కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించి విద్యార్థు ల కష్టాలు గట్టు ఎక్కించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై ఎంఈవో ఆశన్నను వివరణ కోరగా.. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిపి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

బోథ్ ఆసుపత్రికి వైద్యుల నియామకం



జిల్లా వైద్యాధికారిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బోథ్, జూలై1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వఆసుపత్రికి ఎట్టకేలకు వైద్యులను నియమించారు. గత కొంతకాలంగా ఆసుపత్రిలో తీవ్రమైన వైద్యుల కొరత ఉండడంతో వైద్యసేవలు మండల ప్రజలకు ఆశించిన స్థాయిలో అందలేదన్న విమర్శలువచ్చాయి. దీంతో స్థానిక అధికారపార్టీ నాయకులు డాక్టర్ నియామకం కోసం జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుపాటు కలెక్టర్‌ల దృష్టికి తెచ్చారు. దీంతో మంగళవారం ఆసుపత్రికి డాక్టర్ నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం ఐదుగురు ఎంబిబిఎస్ వైద్యులు విధులు హాజరుకాగా మరో ముగ్గురు పీజీ వైద్యులు విధుల్లో చేరరన్నారు. తమ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వైద్యులను పంపించినందుకు జిల్లా వైద్యాధికారి జైసింగ్ రాథోడ్ సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీచైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ చైర్మన్ రాజుయాదవ్, అధికార ప్రతినిధి చంటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్రార్, సోనాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

టెక్నాలజీతో క్రిమినల్స్‌కు చెక్



- జిల్లా పోలీసుశాఖలో అంబిస్
- ఇక నేరగాళ్ల వేలితో పాటు కాలి ముద్రల గుర్తింపు
- ఐరిష్‌తో ఫేషియల్ రికాగ్నైజేషన్
- జిల్లా పోలీస్ స్టేషన్లకు లైవ్ స్కానర్ల పంపిణీ
- కొత్త టెక్నాలజీ వినియోగంపై సిబ్బందికి ట్రైనింగ్‌లు

నిర్మల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : కరుడుగొట్టిన నేరగాళ్లు ఇక పోలీసుల వల నుంచి తప్పించుకోలేరు. జిల్లాలో పోలీస్ శాఖ అమలు చేయబోతున్న అంబిస్ సాంకేతిక పరిజ్ఞానం నేరగాళ్లు ఎక్కడ ఉన్న వారిని పోలీసులకు పట్టించబోతోంది. ఇప్పటి వరకు పోలీసులు టెక్నాలజీ వేలి ముద్రలకే పరిమితం కాగా ఇక నుంచి అంబిస్ టెక్నాలజీతో నేరగాళ్ల కాలి ముద్రలను కూడా తీసుకోనున్నారు. దీని కోసం పోలీసుశాఖ ఆధ్వర్యంలో అంబిస్ పరికరాలను ప్రత్యేకంగా తయారు చేశారు. ఈ పరికరాలను అన్ని పోలీసుస్టేషన్‌లకు పంపిణీ చేసి అక్కడి కొంత మంది సిబ్బందికి ఈ పరికరం నిర్వహణపై శిక్షణను కూడా ఇవ్వనున్నారు. కాగా ఈ అంబిస్ పరికరంతో నేరస్తుల చేతి, కాలి ముద్రలతో పాటు నేరస్తుల ఐరిష్, ముఖ కవలికలు, వారి ఎత్తు, రువ, చేతి రాత ఇలా ప్రతి అంశాన్ని నిక్షిప్తం చేసే అవకాశం ఉంది. ఏదైనా ఘోర నేరం గాని దోపిడీ దొంగతనం గాని జరిగినప్పుడు వాటికి పాల్పడిన నేరస్తులను గుర్తించేందుకు తమ వద్ద ఉన్న పాత నేరస్తుల వివరాలన్నింటినీ ఈ అంబిస్ పరికరం ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ వివరాల ఆధారంగా పోలీసులు నేరస్తులను వెంటనే పట్టుకునే అవకాశం ఏర్పడనుంది.



అంబిస్‌కు సంబంధించిన పరికరాలను అందజేస్తున్న ఎస్పీ

అఫీజ్ టెక్నాలజీకి ప్రత్యామ్నాయంగా అంబిస్ టెక్నాలజీ

ఇప్పటి వరకు నేరస్తులను గుర్తించేందుకు పోలీసులు అఫీజ్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఈ టెక్నాలజీతో లైవ్ స్కానర్ ద్వారా నేరగాళ్ల వేలిముద్రలు, అరచేతి ముద్రలు మాత్రమే తీసుకునే వారు. అయితే నేరస్తులు తమ తెలివితేటలతో ఈ వేలి ముద్రలు, అరచేతి ముద్రలను లైవ్ స్కానింగ్‌లో క్లారిటీ రాకుండా చూసుకుంటున్నారన్న ఫిర్యాదులున్నాయి. చాలాసార్లు దీని ద్వారా నేరస్తులను గుర్తించడంలో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని అఫీజ్ టెక్నాలజీని కాకుండా ఇక నుంచి అంబిస్ టెక్నాలజీని వినియోగించబోతున్నారు.

తెరపైకి కొత్త టెక్నాలజీ

ఇక నుండి పోలీసుశాఖ వినియోగించబోతున్న అంబిస్ టెక్నాలజీ అనేక ప్రత్యేకతలతో కూడుకున్నది. అంబిస్ టెక్నాలజీలో ఆప్టిప్లెక్స్ ఆల్ ఇన్ వన్, ఐరిష్ స్కానర్, ఎప్సన్ వి 39 స్కానర్, లాజిక్ వెబ్ కామ్, హెల్త్ సెన్స్ బిఎస్ 161, ఎమ్ఎస్‌సిడి పాపి లోన్ పామ్ లైవ్ స్కానర్లు ఉంటాయి. వీటన్నింటి ద్వారా సేకరించే వివరాలను అంబిస్ డాటా బేస్ సర్వర్‌లో నిక్షితం చేసి ఏదైనా నేరం జరిగినప్పుడు అక్కడి అన్ని సాక్షాలతో సరిపోలుస్తారు. దీంతో నేరస్తులను కొనుగొనడం అత్యంత సులభతరం అవుతుందని పోలీసు అధికారులు వెల్లడిస్తున్నారు.

టెక్నాలజీ సహకారంతో నేరాల తగ్గింపు

జానకీషర్మిల, ఎస్పీ, నిర్మల్ జిల్లా

జిల్లాలోని 12 పోలీసుస్టేషన్‌లలో నేరాలను పూరిస్థాయిలో తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ఇందులో భాగంగానే అంబిస్ టెక్నాలజీని అమలు చేయనున్నాం. దీనికోసం గాను ఈ టెక్నాలజీకి సంబంధించిన పరికరాలన్నింటినీ పోలీసుస్టేషన్‌లకు పంపిణీ చేస్తున్నాము. కొత్త టెక్నాలజీతో నేరస్తులను గుర్తించడం



పరికరాలను పరిశీలిస్తున్న ఎస్పీ డాక్టర్ జానకీషర్మిల

సులభతరం అవుతుంది. పోలీసు అధికారులకు సాంకేతిక ఇబ్బందులు కూడా తొలగిపోతాయి. దీనికోసం గాను అన్ని పోలీసుస్టేషన్‌లలో ఎంపిక చేసిన సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నాము. ఇక నుంచి ప్రతి పోలీసు సిబ్బందికి టెక్నాలజీపై పట్టు ఉండే విధంగా చర్యలు తీసుకోబోతున్నాం. నేరాల నివారణ, నేరస్తులను గుర్తించడం లాంటి అంశాలలో టెక్నాలజీ కీలక పాత్ర పోషించబోతోంది.



బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేఎల్పీ నేత



రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. రాంచందర్‌రావుకి మంగళవారం శుభాకాంక్షలు తెలియజేసినట్లు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య, అంజిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా నాయకులు



రామచంద్రరావుకు సరస్వతీదేవి చిత్రపటాన్ని అందజేస్తున్న నాయకులు

నిర్మల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతాపార్టీ జిల్లా నాయకులు మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, సరస్వతీదేవి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిపాండే, నారాయణరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆడెపు సుధాకర్, తదితరులు ఉన్నారు.

సమష్టికృషితో ప్రగతి బాటలో టీజీబీ

- టీజీబీ రీజనల్ మేనేజర్ పి. నవీన్‌కుమార్

నిర్మల్ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రగతిబాటలో నడిచేందుకు బ్యాంక్ అధికారులతో పాటు సిబ్బంది సమిష్టి కృషే కారణమని టీజీబీ రీజనల్ మేనేజర్ పి.నవీన్‌కుమార్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిర్మల్ ప్రధానశాఖ సీనియర్ మేనేజర్‌గా పని చేసిన కే. హనుమాన్లు సోమవారం పదవీ విరమణ చేయగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్యాంక్ ఉద్యోగులతో కలిసి హనుమాన్లు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో 40 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో 15 శాఖల్లో విధులను నిర్వర్తించి ఇక్కడ పని చేసిన మంచి అధికారిగా హనుమాన్లు గుర్తింపు పొందారన్నారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బ్రాంచ్ మేనేజర్ ఆర్. శశికాంత్‌తో పాటు జిల్లాలోని వివిధ టీజీబీ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెరుచుకున్న బాబ్లీ ప్రాజెక్టు గేట్లు



బాబ్లీ ప్రాజెక్టు గేట్లు తెరవడంతో వెళుతున్న నీటి ప్రవాహం

బాసర, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకి ఎగువన గల మహారాష్ట్రలోని బాబ్లీ గేట్లనను మంగళవారం అధికారుల సమక్షంలో తెరుచుకున్నాయి. 14 గేట్లను ఎత్తి నీటిని దిగువన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వదిలారు. వివాస్పద ఈ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టు తీర్పు మేరకు జూలై 1వ తేదీన గేట్లను ఎత్తి అక్టోబర్ 28వ తేదీన గేట్లను మూసివేయాలి. ఈ మేరకు రెండు రాష్ట్రాల నీటి పారుదల శాఖ అధికారులతో పాటు కేంద్ర జల వనరుల శాఖ అధికారుల సమక్షంలో ప్రతి సంవత్సరం గేట్ల మూసివేత, ఎత్తివేత కొనసాగుతుంది. మంగళవారం కూడా అధికారుల సమక్షంలో ప్రాజెక్టు గేట్లు తెరుచుకున్నాయి.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకుడు



కాంగ్రెస్‌లో చేరిన జాన్‌సత్య

దిలావర్‌పూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం ఉపాధ్యక్షుడు, బీజేపీ నాయకుడు జాన్ సత్య మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటకం రాజారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి జాన్ సత్యను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్‌సత్య మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితుడై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణ, మైనారిటీ నాయకుడు సలీం, ఎస్సీ సెల్ నాయకుడు సప్పల రవి ఉన్నారు.

కడెం ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కడెం ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

కడెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : కడెం సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సాయికిరణ్‌ని కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రొద్దుటూరు సతీష్ రెడ్డి కాంగ్రెస్ నేతలతో కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోల శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

దిలావర్‌పూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల విద్యాధికారి కే.శంకర్ అన్నారు. గుండంపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలశక్తిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బ్రహ్మణ్‌గావ్ ఎత్తిపోతల పథకానికి రూ. 5.88 కోట్ల మంజూరు

- ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్



ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్

భైంసా, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మణ్‌గావ్ ఎత్తిపోతల పథకం మరమ్మతుల కోసం గాను రూ. 5.88కోట్ల నిధులు మంజూరైనట్లుగా ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ తెలిపారు. 2013 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 6100 ఎకరాల సాగు నీరు అందించే లక్ష్యంతో రూ. 81కోట్లతో బ్రహ్మణ్‌గావ్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టిందన్నారు. అయితే గత పాలకవర్గం అనుసరించిన నిర్లక్ష్య ధోరణి విధానాల మూలంగా సంబంధిత ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతాంగానికి చుక్కబొట్టు సాగునీరు అందలేదన్నారు. ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా మారడంతో పథకానికి సంబంధించిన పరికరాలు, ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైనట్లుగా పేర్కొన్నారు. ఆయకట్టు రైతాంగం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత పథకం పునరుద్ధరణ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. పలుమార్లు ప్రభుత్వానికి సైతం నివేదించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం పథకం పునరుద్ధరణ కోసం గాను రూ. 5.88కోట్లు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. మరమ్మతులు పూర్తయితే ఆయకట్టు రైతాంగం దశాబ్ద కల నేరవేరి సాగు నీటి వ్యవస్థ మెరుగు కానుందని పేర్కొన్నారు. నిధుల మంజూరికి తోడ్పాటునిచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణరావ్, మంత్రి సీతక్కలకు నియోజకవర్గ రైతాంగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా పేర్కొన్నారు.

- ఆలయాలకు నిధుల మంజూరు

నియోజకవర్గ పరిధిలోని పలు ఆలయాల నిర్మాణం, అధనపు నిర్మాణాల కోసం కామన్ గుడ్ ఫండ్ కింద రూ. 84లక్షల నిధులు మంజూరైనట్లుగా ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ పేర్కొన్నారు. కుబీర్ మండలంలోని పల్సి గ్రామ దత్తాత్రేయ ఆలయానికి రూ. 12లక్షలు, కుంటాల మండలం ఓలా శివాలయానికి రూ. 7లక్షలు, కుంటాల మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయానికి రూ. 15లక్షలు, తానూర్ మండలంలోని బెల్‌తరోడ హనుమాన్ మందిర్‌కు రూ. 10లక్షలు, భైంసా మండలంలోని కుంసర గ్రామ శివాలయానికి రూ. 25లక్షలు మంజూరైనట్లుగా పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆలయాలను ఆదర్శ ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు బాధ్యాతయుతమైన విధానాల ద్వారా అంకిత భావంతో కృషి చేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

పోటీ పరీక్షలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఉచిత కోచింగ్

- మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం

దిలావర్‌పూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం అన్నారు. మంగళవారం దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జాదవ్ పరుశురాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జాతీయస్థాయిలో నిర్వహించే జేఈఈ, నీట్, క్లాట్ పోటీ పరీక్షల కోసం ప్రఖ్యాతి గాంచిన ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీతో ఇంటర్మీడియట్ బోర్డ్ ఒప్పందాన్ని చేసుకుని ఆన్‌లైన్ ఉచిత కోచింగ్ ఇవ్వడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిందన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలలో ఇప్పటి వరకు 173 అడ్మిషన్లు చేయడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు. మరిన్ని అడ్మిషన్లు పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం కళాశాలలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థి పబ్లిక్ ఎగ్జామ్స్‌కు హాజరయ్యే విధంగా చూడాలని, ప్రతి విద్యార్థి స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకునేలా చూడాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, కేజీఎంసీ ఆనందం, అధ్యాపకులు పాల్గొన్నారు.



అధ్యాపకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మాధ్యమిక విద్యాధికారి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కస్తూర్బా పాఠశాలలో వంట గదిని పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో

మామడ, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సుశీల్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున ఎంపీవో ఖలీం అహ్మద్‌తో కలిసి కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ... ఉన్నత లక్ష్యం చేరుకోవాలంటే కష్టపడి చదవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. వీరి వెంట ఎస్‌వో జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. అనంతరం కమల్‌కోట్ గ్రామంలో డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

అక్రమ కట్టడాలను పరిశీలించిన డీఎల్‌పీవో

కుంటాల, జూలై, 1 : (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో రోడ్లపై అక్రమంగా భవనాల మెట్లు నిర్మిస్తున్నారని అధికారులు పట్టించుకోవడం లేదని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్థుల ఫిర్యాదు మేరకు మంగళవారం డీఎల్‌పీవో సుదర్శన్ గ్రామానికి చేరుకొని పరిశీలించారు. రోడ్లపై అక్రమంగా కట్టడాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ కలిసి కట్టుగా ఉండి ఎవరూ కూడా రోడ్లపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టకుండా చూసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఎంపీవో రహీం, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సుదర్శన్

ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



సారంగవిజయ్ (ఫైల్)

సోన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సాకెర గ్రామానికి చెందిన సారంగ విజయ్(29) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మృతుడు సారంగ విజయ్ చీము గడ్డలు అవ్వడంతో ఆసుపత్రిలో చూపించిన తగ్గడం లేదని మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన విజయ్ సూర్య కుటీర్ నందు వేపచెట్టు కొమ్మకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు విజయ్‌కి ఆరు నెలల క్రితం లక్ష్మీ అనే అమ్మాయితో వివాహం అయ్యింది. మృతుడి తల్లి సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోన్ ఎస్సై కే. గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఒకరి మరణానికి కారణమైన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు

నిర్మల్ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మనుషులు చనిపోతారని తెలిసి కూడా తోట చుట్టూ జీఐ వైర్ చుట్టి దానికి కరెంట్ సప్లై ఇచ్చి ఒక మనిషి మరణానికి కారణమైన వ్యక్తి 2 సంవత్సరాల కారాగార శిక్ష, రూ. 4,000ల జరిమానా విధించినట్లు జిల్లా న్యాయాధికారి శ్రీవాణి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం 2020 సంవత్సరంలో గుడికి త్రయంబకరావు, భామిని(బి) నివాసులు తన మొక్కజొన్న తోట చుట్టూ అడవి జంతువులు వస్తాయని జీఐ వైర్‌తో చుట్టూ దానికి కరెంట్ సప్లై ఇచ్చాడు. ఇట్టి కరెంట్ సప్లై ద్వారా జంతువులే కాకుండా మనుషులు కూడా చనిపోతారని తెలిసి కూడా తన తోట చుట్టూ జీఐ వైర్ చుట్టి దానికి కరెంట్ సప్లై ఇచ్చాడు. దీని వల్ల జాదవ్ బాలాజీ నివాసము భామిని(బి) అనే వ్యక్తి కాలికి ఆ వైర్ తగలడం వల్ల జాదవ్ బాలాజీ అక్కడికక్కడే మరణించడం జరిగింది. కేసు సాక్ష్యాలను పరిశీలించిన తరువాత మంగళవారం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్టు జడ్జి శ్రీవాణి నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 4,000ల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ.. సమాజంలో నేరం చేసిన వారు ఎవరు కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ అన్నారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషిచేసి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. వినోద్‌రావు విచారణ అధికారులు ఇన్స్‌పెక్టర్లు బి. శ్రీనివాస్ రెడ్డి (ప్రస్తుతం డీఎస్పీ), ఎల్. జీవన్ రెడ్డి (ప్రస్తుం డీఎస్పీ), ఎల్. వెంకట రమణ (ప్రస్తుతం ఇన్స్‌పెక్టర్) డ్యూటీ ఆఫీసర్స్ అయిన ఏఎస్సై డల్లు సింగ్, ప్రభాకర్ హెచ్‌సీ, వినోద్ కుమార్ పీసీ, లైజెనింగ్ ఆఫీసర్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నిర్మల్ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : బంగల్‌పేట్ 11 కేవీ, గాజులపేట్ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ ఏరియా, మోచిగల్లీ, బుధవార్‌పేట్, గాంధీచౌక్, కబుతర్ కమాన్, బంగల్‌పేట్, నాయుడువాడ, బోయవాడ, రామ్‌రావుబాగ్, గాజులపేట్, డాక్టర్స్ లైన్, మొదలైన ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

లేగదూడకు బారసాల

కుబీర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పల్సి గ్రామానికి చెందిన పురంశెట్టి పద్మ-శ్రీరామ్ దంపతులు సోమవారం రాత్రి తన మన్మడి 21వ రోజు తొట్లే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో తనకు చెందిన ఆవు లేగదూడకు జన్మనిచ్చి 21 రోజులు కావడంతో అదే తొట్లేలో లేగదూడను ఉంచి బారసాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గతంలో ఆవుకు కూడా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.